ఎన్‌బీఎఫ్‌సీలకు రిస్కే

గోల్డ్ లోన్స్‌పై ఆర్బీఐ మార్గదర్శకాలపట్ల క్రిసిల్ నివేదిక

ముంబై, మే 6: బంగారాన్ని తాకట్టు పెట్టి తీసుకునే రుణాలకు సంబంధించి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) తెచ్చిన ముసాయిదాలో ప్రతిపాదించిన మార్గదర్శకాల అమలు బ్యాంకింగేతర ఆర్థిక సంస్థ (ఎన్‌బీఎఫ్‌సీ)లకు ఇబ్బందేనని దేశీయ రేటింగ్ ఏజెన్సీ క్రిసిల్ మంగళవారం విడుదల చేసిన ఓ నివేదికలో అభిప్రాయపడింది. దీనివల్ల ఆస్తుల వృద్ధి నెమ్మదిస్తుందని పేర్కొన్నది. లోన్ టు వాల్యూ, రెన్యువల్/బుల్లెట్ లోన్స్ టాప్-అప్‌లపైనే ఆర్బీఐ డ్రాఫ్ట్ గైడ్‌లైన్స్ ప్రధాన లక్ష్యంగా ఉన్నట్టు తెలిపింది. కాగా, ఈ డ్రాఫ్ట్‌ను గత నెల ఏప్రిల్‌లో ఆర్బీఐ తీసుకొచ్చింది. రుణాల మంజూరులో ఆయా సంస్థలు అనుసరిస్తున్న విధానాల్లో ఉన్న తేడాలను సరిచేసేందుకే ఇది అంటూ ఆర్బీఐ చెప్తున్నది.

రూ.2,400 పెరిగిన పసిడి ధర

బంగారం ధరలు మళ్లీ పుంజుకుంటున్నాయి. దేశీయ మార్కెట్‌లో తులం విలువ మరోసారి లక్ష రూపాయలకు చేరువైంది. మంగళవారం ఒక్కరోజే ఢిల్లీలో 24 క్యారెట్ (99.9 స్వచ్ఛత) 10 గ్రాములు రూ.2,400 ఎగిసి రూ.99,750కి చేరింది. దీంతో వరుసగా మూడోరోజూ రేట్లు ఎగబాకినట్టైంది. జ్యుయెల్లర్స్, ఇన్వెస్టర్లు పసిడి కొనుగోళ్లకు ప్రాధాన్యతనిస్తుండటమే కారణమని అఖిల భారత సరఫా అసోసియేషన్ తెలిపింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ టారిఫ్‌లతోపాటు, అమెరికా రిజర్వ్ బ్యాంకైన ఫెడ్ రిజర్వ్ బుధవారం జరిపే ద్రవ్యసమీక్ష సైతం ధరల పెరుగుదలకు దారితీస్తున్నాయని మార్కెట్ నిపుణులు విశ్లేషిస్తున్నారు. ఇక వెండి ధర కూడా కిలో రూ.1,800 ఎగిసి రూ.98,500 వద్ద నిలిచింది. అంతర్జాతీయ మార్కెట్‌లో ఔన్స్ గోల్డ్ 45.65 డాలర్లు పెరిగి 3,379.77 డాలర్లను తాకింది. వెండి 33 డాలర్లుగా ఉన్నది. హైదరాబాద్‌లో 24 క్యారెట్ పుత్తడి రేటు తులం రూ.2,730 ఎగిసి రూ.98,460 వద్ద ఆగింది. 22 క్యారెట్ రూ.2,500 ఎగబాకి రూ.90,250గా ఉన్నది. అలాగే ఫ్యూచర్ మార్కెట్ విషయానికొస్తే.. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్‌పై జూన్ నెల డెలివరీకిగాను గోల్డ్ కాంట్రాక్ట్స్ ట్రేడింగ్ రూ.1,613 పుంజుకొని రూ.96,262 పలికింది.

గృహ రుణాలపై బీవోబీ శుభవార్త

వడ్డీరేట్లను 40 బేసిస్ పాయింట్లు తగ్గించిన బ్యాంక్ • కొత్త రుణాలు 8 శాతం వార్షిక వడ్డీతో ప్రారంభం

న్యూఢిల్లీ, మే 6: ప్రభుత్వరంగ బ్యాంకింగ్ దిగ్గజాల్లో ఒకటైన బ్యాంక్ ఆఫ్ బరోడా (బీవోబీ) గృహ రుణ గ్రహీతలకు శుభవార్తను అందించింది. గృహ రుణాలపై వడ్డీరేటును ఒకేసారి 40 బేసిస్ పాయింట్లు తగ్గిస్తున్నట్టు నిర్ణయం తీసుకున్నది. ఈ తగ్గింపు కొత్తగా గృహ రుణాలు తీసుకునేవారికి వర్తించనున్నదని పేర్కొంది. బ్యాంక్ తీసుకున్న తాజా నిర్ణయంతో వేతన జీవులు తీసుకునే రూ.15 లక్షలకు పైగా గృహ రుణాలపై వడ్డీరేటు 8 శాతంతో ప్రారంభంకానున్నాయి. గరిష్ఠంగా 9.50 శాతం వసూలు చేస్తున్నట్టు పేర్కొంది. వారి క్రెడిట్ స్కోర్ ఆధారంగా వడ్డీరేట్లను నిర్ణయించనున్నట్టు, అలాగే ప్రాసెసింగ్ ఫీజు, ఇతర ఫీజులపై డిస్కౌంట్‌ను కల్పిస్తున్నది. ఇప్పటికే బ్యాంక్ రెపో రేటుతో అనుసంధానమైన రుణాలపై వడ్డీరేటును తగ్గించిన విషయం తెలిసిందే. అలాగే మహిళా రుణగ్రహీతలకు 5 బేసిస్ పాయింట్ల రాయితీని కల్పిస్తున్న బ్యాంక్..40 ఏండ్ల లోపు మహిళలు తీసుకునే గృహ రుణాలు, లోన్ ట్రాన్స్‌ఫర్ చేసుకునే వారికి 10 బేసిస్ పాయింట్లు తగ్గిస్తున్నట్టు బీవోబీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సంజయ్ ముదలియర్ తెలిపారు. గృహాలు కొనుగోలు చేసేవారికి తక్కువ వడ్డీకే రుణాలు అందించాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్టు చెప్పారు. అలాగే గత నెలలో మార్జినల్ కాస్ట్ ఆఫ్ లెండింగ్ రేటు(ఎంసీఎల్‌ఆర్)ని కూడా సవరించింది. ఒక్కరోజు కాలపరిమితి కలిగిన రుణాలపై ఎంసీఎల్‌ఆర్‌ని 8.15 శాతానికి, ఏడాది రుణాలపై 9 శాతంగా నిర్ణయించింది. ఇప్పటికే స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పంజాబ్ నేషనల్ బ్యాంక్, ఇండియన్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, కెనరా బ్యాంక్‌లు గృహ రుణాలపై వడ్డీరేట్లను తగ్గించాయి.

బ్యాంక్ లాభం రూ.5,048 కోట్లు

బీవోబీ ఆశాజనక ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. మార్చి త్రైమాసికానికిగాను బ్యాంక్ రూ.5,048 కోట్ల నికర లాభాన్ని గడించింది. అంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో నమోదైన రూ.4,886 కోట్ల లాభంతో పోలిస్తే కేవలం 3 శాతం వృద్ధిని కనబరిచింది. సమీక్ష కాలంలో బ్యాంక్ ఆదాయం రూ.33,775 కోట్ల నుంచి రూ.35,852 కోట్లకు ఎగబాకినట్టు బీఎస్ఈకి సమాచారం అందించింది. బ్యాంక్ స్థూల నిరర్థక ఆస్తుల విలువ 2.92 శాతం నుంచి 2.26 శాతానికి దిగిరాగా, నికర ఎన్‌పీఏ 0.68 శాతం నుంచి 0.58 శాతానికి దిగొచ్చాయి. మరోవైపు, 2024-25 ఆర్థిక సంవత్సరానికిగాను రూ.1,38,089 కోట్ల ఆదాయంపై రూ.19,581 కోట్ల నికర లాభాన్ని గడించింది. అలాగే గడిచిన ఆర్థిక సంవత్సరానికిగాను రూ.2 ముఖ విలువ కలిగిన ప్రతిషేరుకు రూ.8.35 డివిడెండ్‌ను బ్యాంక్ బోర్డు ప్రతిపాదించింది. నిరాశాజనక ఆర్థిక ఫలితాలు ప్రకటించడంతో బ్యాంక్ షేరు కుప్పకూలింది. మార్కెట్ ముగిసే సమయానికి 10.27 శాతం తగ్గి రూ.223.65 వద్ద ముగిసింది. దీంతో బ్యాంక్ మార్కెట్ విలువ రూ.13,238.68 కోట్లు కరిగిపోయి రూ.1,15,657.52 కోట్లుగా నమోదైంది.

ఫాల్కన్ ఇన్వాయిస్ సీఈవో అరెస్టు

హైదరాబాద్, మే 6 (నమస్తే తెలంగాణ) : అధిక వడ్డీ ఆశచూపి సుమారు 7,056 మంది డిపాజిటర్లను మోసం చేసిన కేసులో ఫాల్కన్ ఇన్వాయిస్ డిస్కౌంటింగ్ అప్లికేషన్ సీఈవో యోగేంద్ర సింగ్(ఏ4)ను హైదరాబాద్ సీఐడీ పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. ఈ కేసులో బాధితుల నుంచి సుమారు రూ.4,215 కోట్లను సేకరించినట్లు సీఐడీ గుర్తించింది. వివరాల్లోకి వెళ్తే.. సికింద్రాబాద్‌కు చెందిన యోగేంద్రసింగ్, ఆ సంస్థ ఎండీ అమర్ దీప్‌కుమార్‌లు కలిసి సోషల్ మీడియా, టెలీకాలర్ల ద్వారా తమ సంస్థలో పెట్టుబడి పెడితే అధిక వడ్డీలు వస్తాయంటూ ఆశచూపి వేలాది మందిని మోసం చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న సైబరాబాద్ పోలీసులు ఈ కేసును సీఐడీకి బదిలీ చేశారు.

మార్కెట్లకు భారత్-పాక్ గుబులు

నష్టాల్లో సూచీలు.. సెన్సెక్స్ 156, నిఫ్టీ 82 పాయింట్లు డౌన్

ముంబై, మే 6: దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం నష్టపోయాయి. మదుపరులను భారత్-పాక్ ఉద్రిక్తతలు వెంటాడాయి. దీంతో అమ్మకాల ఒత్తిడికి లోనయ్యారు. అమెరికా ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్ ద్రవ్యసమీక్ష సైతం ఇన్వెస్టర్లను ఆచితూచి అడుగులు వేసేలా చేసింది. ఈ క్రమంలోనే బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ 155.77 పాయింట్లు లేదా 0.19 శాతం కోల్పోయి 80,641.07 వద్ద ముగిసింది. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీ సైతం 81.55 పాయింట్లు లేదా 0.33 శాతం పడిపోయి 24,379.60 వద్ద నిలిచింది. ఫలితంగా వరుసగా రెండు రోజులపాటు అందుకున్న లాభాలకు బ్రేక్ పడినట్టైంది. సెన్సెక్స్ షేర్లలో ఎటర్నల్, టాటా మోటార్స్, ఎస్బీఐ, అదానీ పోర్ట్స్, ఎన్టీపీసీ, ఇండస్‌ఇండ్ బ్యాంక్, బజాజ్ ఫైనాన్స్, ఏషియన్ పెయింట్స్, యాక్సిస్ బ్యాంక్, సన్ ఫార్మా షేర్లు పెద్ద ఎత్తున నష్టపోయాయి.

టీసీఎస్ ఉద్యోగులకు 100% వేరియబుల్ పే

ముంబై, మే 6: దేశీయ ఐటీ దిగ్గజం టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్(టీసీఎస్) మెరుగైన పనితీరు కనబరిచిన ఉద్యోగులకు 100 శాతం వేరియబుల్ చెల్లింపులు జరిపింది. గడిచిన త్రైమాసికానికిగాను అంచనాలకుమించి రాణించిన ఉద్యోగులకు సంస్థ అదనపు ప్రయోజనాలు కల్పించింది. దీంట్లోభాగంగానే మార్చి త్రైమాసికానికిగాను 70 శాతం మంది ఉద్యోగులకు వేరియబుల్ చెల్లింపులు జరిపినట్టు సంస్థ బీఎస్ఈకి సమాచారం అందించింది. ప్రస్తుతం సంస్థలో ఆరు లక్షలకుపైగా ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్నారు.

భారత వృద్ధిరేటుకు కత్తెర్లు

- జీడీపీ అంచనాలను వరుసగా తగ్గిస్తున్న రేటింగ్ ఏజెన్సీలు
- మొన్న ఎస్‌అండ్‌పీ.. నేడు మూడీస్
- ఈసారి 6.3 శాతంగానే..
- ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపుతున్న భారత్-పాక్ ఉద్రిక్తతలు

న్యూఢిల్లీ, మే 6: దేశ జీడీపీ వృద్ధిరేటు అంచనాలకు వరుస కత్తెర్లు పడుతున్నాయి. ఇటీవలే ప్రముఖ గ్లోబల్ రేటింగ్ ఏజెన్సీ ఎస్‌అండ్‌పీ.. తమ గత అంచనాలను సవరించిన విషయం తెలిసిందే. ఇప్పుడు మరో గ్లోబల్ రేటింగ్ ఏజెన్సీ మూడీస్ కూడా అదే బాటలో నడిచింది. ఈ సంవత్సరం (2025) భారత జీడీపీ వృద్ధిరేటు 6.3 శాతానికే పరిమితం కావచ్చని మంగళవారం మూడీస్ రేటింగ్స్ అభిప్రాయపడింది. మునుపు ఇది 6.5 శాతంగా ఉండటం గమనార్హం. ఇక ఎస్‌అండ్‌పీ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025-26) దేశ వృద్ధిరేటును 6.3 శాతానికి కుదించింది. మునుపు 6.5 శాతంగా అంచనా వేసిన సంగతి విదితమే.

అమెరికా దెబ్బ

అమెరికా విధానాల్లో అనిశ్చితి, వాణిజ్య ఉద్రిక్తతల నేపథ్యంలోనే భారత జీడీపీ వృద్ధి అంచనాలకు కోత పెడుతున్నట్టు మూడీస్ వెల్లడించింది. ఈ నెలకుగాను తమ 'అంతర్జాతీయ స్థూల ఆర్థిక ముఖచిత్రం 2025-26'లో భౌగోళిక, రాజకీయ ఒత్తిళ్లు (భారత్-పాకిస్థాన్ ఉద్రిక్తతలు వంటివి) కూడా వృద్ధిని అడ్డుకుంటున్నట్టు మూడీస్ చెప్పింది. ముఖ్యంగా పాక్‌తో యుద్ధం ఉంటుందన్న అంచనాల నడుమ మదుపరులు, వ్యాపారులు వ్యయాలు పెరిగే వీలున్నదంటూ హెచ్చరించింది. ఇదే జరిగితే దేశ జీడీపీ వృద్ధి మరింత పతనం కావచ్చన్న హెచ్చరికలున్నాయి. ఇక వచ్చే ఏడాదికి (2026)గాను భారత జీడీపీ వృద్ధిరేటు అంచనాను ఇప్పటికైతే యథాతథంగా 6.5 శాతంగానే మూడీస్ ఉంచింది.

2025-26కుగాను దేశ జీడీపీ అంచనాలకు కోతలు

సంస్థ	ప్రస్తుతం	మునుపు
ఆర్బీఐ	6.5%	6.7%
ఫిచ్	6.4%	6.5%
ఓఈసీడీ	6.4%	6.9%
ఎస్‌అండ్‌పీ	6.3%	6.5%
ప్రపంచ బ్యాంక్	6.3%	6.7%
మూడీస్(2025)	6.3%	6.5%
ఐఎంఎఫ్	6.2%	6.5%

ముమ్మందూ వడ్డీరేట్ల కోతలు

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) రాబోయే ద్రవ్యసమీక్షల్లో కీలక వడ్డీరేట్లను ఇంకా తగ్గించే అవకాశాలున్నాయని, ఇది దేశ జీడీపీ వృద్ధిరేటు పెరుగుదలకు దోహదపడగలదని మూడీస్ ఈ సందర్భంగా అభిప్రాయపడింది. ఇదిలావుంటే ఈ ఏడాది అమెరికా జీడీపీ అంచనాను 2 శాతం నుంచి 1 శాతానికి, వచ్చే ఏడాదికిగాను 1.8 శాతం నుంచి 1.5 శాతానికి పరిమితం చేసింది. అలాగే చైనా వృద్ధి రేటు ఈ ఏడాది 3.8 శాతంగా, వచ్చే ఏడాదికి 3.9 శాతంగా అంచనా వేసింది.

ఎంజీ విండ్‌సోర్ ప్రో ఈవీ మాడల్

సింగిల్ చార్జింగ్‌తో 450 కిలోమీటర్లు

న్యూఢిల్లీ, మే 6: జేఎస్‌డబ్ల్యూ ఎంజీ మోటర్..దేశీయ మార్కెట్లోకి మరో ఈవీ మాడల్‌ను తీసుకొచ్చింది. విండ్‌సోర్ ప్రో పేరుతో విడుదల చేసిన ఈ మాడల్ సింగిల్ చార్జింగ్‌తో 450 కిలోమీటర్లు ప్రయాణించనున్నది. అదనపు ప్రీమియం ఫీచర్స్‌తో రూపొందించిన ఈ మాడల్ 52.9 కిలోవాట్ల లిథియం ఐరన్ ఫాస్ఫేట్ బ్యాటరీతో తయారైంది. లెవల్ 2తోపాటు అదనపు 12 ఫీచర్స్‌తో కలుపుకొని రూపొందించిన ఈ కారు క్రూజ్ కంట్రోల్, ట్రాఫిక్ జాం అసిస్ట్, ఎల్‌ఈడీ లైట్స్, ఫ్లష్ డోర్ హ్యాండిల్స్, ఏరో-లాంజ్ సీట్లు, 15.6 ఇంచుల టచ్‌స్క్రీన్ ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్, వైర్‌లెస్ ఆండ్రాయిడ్ ఆటో, యాపిల్ కార్‌ప్లే వంటి ఫీచర్స్ ఉన్నాయి. ఈ కారు ధర రూ.20 లక్షలకు పైగా ఉంటుందని అంచనా.

'పుస్తకాల'పై యూనియన్ బ్యాంక్ విచారణ

న్యూఢిల్లీ, మే 6: ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ సంస్థ యూనియన్ బ్యాంక్‌లో పుస్తకాల కొనుగోలు వ్యవహారంపై విచారణ జరుగుతున్నది. ఈ మేరకు మంగళవారం రెగ్యులేటరీ ఫైలింగ్‌లో ఆ బ్యాంక్ స్పష్టం చేసింది. దాదాపు రూ.7.25 కోట్లతో మాజీ ప్రధాన ఆర్థిక సలహాదారు (సీఈఏ) కేవీ సుబ్రమణియన్ రచించిన 'ఇండియా@100: రేపటి ఆర్థిక శక్తి సాకారపు కల' పుస్తకాలను యూనియన్ బ్యాంక్ కొనడం పెద్ద ఎత్తున వివాదస్పదమవుతున్నది. ఏకంగా సుమారు 2 లక్షల పుస్తకాలను తీసుకోవడంతో ఓ బ్యాంక్ ఇన్ని పుస్తకాలను కొనాల్సిన అవసరం ఏమున్నదన్న ప్రశ్నలు తలెత్తుతుండగా, ప్రజాధనం వృథా చేశారన్న విమర్శలూ వెల్లువెత్తుతున్నాయి. అలాగే సీఈఏ హోదాను పుస్తక ప్రచారానికి వాడుకున్నారని, అనుచితంగా వ్యవహరించారని సుబ్రమణియన్‌పైనా అంతా మండిపడుతున్నారు. మరోవైపు సుబ్రమణియన్‌ను ఇటీవలే అంతర్జాతీయ ద్రవ్యనిధి (ఐఎంఎఫ్) ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ హోదా నుంచి కేంద్ర ప్రభుత్వం తొలగించింది. దీంతో అందుకు ఈ వ్యవహారమే కారణమా? అన్న అనుమానాలూ ఇప్పుడు సర్వత్రా వినిపిస్తుండటం గమనార్హం.

కర్రెగుట్ట కాల్పుల్లో మహిళా మావోయిస్టు మృతి!

చికిత్స పొందుతూ జవాన్ మరణం?

ములుగు, మే 6(నమస్తేతెలంగాణ) : ఆపరేషన్ కగార్‌లో భాగంగా కర్రె గుట్టల్లో 16 రోజులుగా నిర్వహిస్తున్న కూంబింగ్ మంగళవారం సైతం కొనసాగింది. భద్రతా బలగాలకు, మావోయిస్టులకు మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో ఓ మహిళా మావోయిస్టు మృతి చెందినట్టు తెలుస్తున్నది. తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దు ప్రాంతంలో మూడు రాష్ట్రాలకు విస్తరించి ఉన్న కర్రెగుట్టల్లో జరిగిన ఎదురు కాల్పుల్లో మృతిచెందిన మావోయిస్టు నుంచి 303 రైఫిల్‌ను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నట్టు సమాచారం. వారిలో సీఆర్‌పీఎఫ్ విభాగంలో అసిస్టెంట్ కమాండెంట్‌గా విధులు నిర్వర్తిస్తున్న సాగర్ బొరాడే మంగళవారం ఢిల్లీలో చికిత్స పొందుతూ మృతిచెందినట్టు వార్తలు వినవస్తున్నాయి. దీనిపై ఎలాంటి ప్రకటన చేయలేదు.

విశేష పత్రం
పార్ట్ II - సెక్షన్ 3 - సబ్ సెక్షన్ (ii)
రైల్వే మంత్రిత్వ శాఖ (దక్షిణ మధ్య రైల్వే)
PUB/312
ప్రకటన
సికింద్రాబాద్, 12 మార్చి, 2025
S.O.1207(E)- రైల్వేల చట్టం 1968లోని సెక్షన్ 2 యొక్క క్లాజ్ (37A) ద్వారా సంక్రమించిన అధికారాల్ని వినియోగించుకుంటూ కేంద్ర ప్రభుత్వం అధికారిక రాజపత్రంలో ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి వర్తింపుతో ప్రజోపయోగార్థము జాతీయ మౌలిక సదుపాయాలు ఏర్పాటు నిమిత్తం తెలంగాణ రాష్ట్రంలోని కరీంనగర్ జిల్లాలో భూమిని సేకరించుటకు స్పెషల్ రైల్వే ప్రాజెక్ట్‌గా "బిసుగిర్ షరీఫ్-పొట్కపల్లి స్టేషన్ల మధ్య కి.మీ.315/5-7 వద్ద లెవల్ క్రాసింగ్ నెం.28కు బదులుగా రోడ్ ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణం" కొరకు ఇందుమూలముగా ప్రకటిస్తోంది.
[File No. : W.Con/RSP/Gazette /37A/LC. 28 /KZJ - BPQ/ SC]
(మనోజ్ కుమార్)
చీఫ్ ఇంజినీర్/ C/RSP, S.Cరైల్వే, సికింద్రాబాద్

విశేష పత్రం
పార్ట్ II - సెక్షన్ 3 - సబ్ సెక్షన్ (ii)
రైల్వే మంత్రిత్వ శాఖ (దక్షిణ మధ్య రైల్వే)
ప్రకటన
సికింద్రాబాద్, 11 మార్చి, 2025
S.O.1208(E)- రైల్వేల చట్టం 1968లోని సెక్షన్ 2 యొక్క క్లాజ్ (37A) ద్వారా సంక్రమించిన అధికారాల్ని వినియోగించుకుంటూ కేంద్ర ప్రభుత్వం అధికారిక రాజపత్రంలో ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి వర్తింపుతో ప్రజోపయోగార్థము జాతీయ మౌలిక సదుపాయాలు ఏర్పాటు నిమిత్తం తెలంగాణ రాష్ట్రంలోని పెద్దపల్లి జిల్లాలో భూమిని సేకరించుటకు స్పెషల్ రైల్వే ప్రాజెక్ట్‌గా "పొట్కపల్లి-బిసుగిర్ షరీఫ్ స్టేషన్ల మధ్య కి.మీ.314/30-32 వద్ద లెవల్ క్రాసింగ్ నెం.29కు బదులుగా రోడ్ ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణం" కొరకు ఇందుమూలముగా ప్రకటిస్తోంది.
[File No. : W.Con/RSP/Gazette /37A/LC. 29 /KZJ - BPQ/ SC]
(మనోజ్ కుమార్)
చీఫ్ ఇంజినీర్/ C/RSP, S.Cరైల్వే, సికింద్రాబాద్

విశేష పత్రం
పార్ట్ II - సెక్షన్ 3 - సబ్ సెక్షన్ (ii)
రైల్వే మంత్రిత్వ శాఖ (దక్షిణ మధ్య రైల్వే)
ప్రకటన
సికింద్రాబాద్, 11 మార్చి, 2025
S.O.1209(E)- రైల్వేల చట్టం 1968లోని సెక్షన్ 2 యొక్క క్లాజ్ (37A) ద్వారా సంక్రమించిన అధికారాల్ని వినియోగించుకుంటూ కేంద్ర ప్రభుత్వం అధికారిక రాజపత్రంలో ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి వర్తింపుతో ప్రజోపయోగార్థము జాతీయ మౌలిక సదుపాయాలు ఏర్పాటు నిమిత్తం తెలంగాణ రాష్ట్రంలోని పెద్దపల్లి జిల్లాలో భూమిని సేకరించుటకు స్పెషల్ రైల్వే ప్రాజెక్ట్‌గా "పొట్కపల్లి-కొల్నూర్ స్టేషన్ల మధ్య కి.మీ.310/24-26 వద్ద లెవల్ క్రాసింగ్ నెం.31కు బదులుగా రోడ్ ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణం" కొరకు ఇందుమూలముగా ప్రకటిస్తోంది.
[File No. : W.Con/RSP/Gazette /37A/LC. 31 /KZJ - BPQ/ SC]
(మనోజ్ కుమార్)
చీఫ్ ఇంజినీర్/ C/RSP, S.Cరైల్వే, సికింద్రాబాద్

విశేష పత్రం
పార్ట్ II - సెక్షన్ 3 - సబ్ సెక్షన్ (ii)
రైల్వే మంత్రిత్వ శాఖ (దక్షిణ మధ్య రైల్వే)
ప్రకటన
సికింద్రాబాద్, 11 మార్చి, 2025
S.O.1211(E)- రైల్వేల చట్టం 1968లోని సెక్షన్ 2 యొక్క క్లాజ్ (37A) ద్వారా సంక్రమించిన అధికారాల్ని వినియోగించుకుంటూ కేంద్ర ప్రభుత్వం అధికారిక రాజపత్రంలో ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి వర్తింపుతో ప్రజోపయోగార్థము జాతీయ మౌలిక సదుపాయాలు ఏర్పాటు నిమిత్తం తెలంగాణ రాష్ట్రంలోని పెద్దపల్లి జిల్లాలో భూమిని సేకరించుటకు స్పెషల్ రైల్వే ప్రాజెక్ట్‌గా "పొట్కపల్లి-కొల్నూర్ స్టేషన్ల మధ్య కి.మీ.310/2-4 వద్ద లెవల్ క్రాసింగ్ నెం.32కు బదులుగా రోడ్ ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణం" కొరకు ఇందుమూలముగా ప్రకటిస్తోంది.
[File No. : W.Con/RSP/Gazette /37A/LC. 32 /KZJ - BPQ/ SC]
(మనోజ్ కుమార్)
A0640 చీఫ్ ఇంజినీర్/ C/RSP, S.Cరైల్వే, సికింద్రాబాద్

వెదిరె శ్రీరాంతో సీఎం రేవంత్ భేటీ!

మొదటిపేజీ తరువాయి...

ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కూడా పాల్గొన్నారు. ఇరిగేషన్ శాఖ అధికారులను కూడా పక్కన పెట్టి మరీ ఆయనతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేకంగా భేటీ కావడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకున్నది. మేడిగడ్డపై ఎన్‌డీఎస్ఏ నివేదిక ఇవ్వడంతో పాటు, త్వరలోనే కాళేశ్వరం కమిషన్ కూడా తన నివేదికను సమర్పించేందుకు సిద్ధమవుతున్న తరుణంలో వారివురి భేటీ చ ర్చనీయాంశంగా మారింది. దాదాపు గంటకుపైగా వెదిరె శ్రీరామ్‌తో సీఎం రహస్య మంతనాలు సాగించారని సమాచారం. వాస్తవంగా ఇరిగేషన్ శాఖపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహిస్తారని ఈఎన్సీతోపాటు ఇతర ఉన్నతాధికారులకు సమాచారం అందింది. ప్రధానంగా ఇటీవల కాళేశ్వరం ప్రాజెక్టుపై ఎన్‌డీఎస్ఏ (నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ) సమర్పించిన నివేదిక పై చర్చ ఉంటుందని సీఎంవో వర్గాలు వెల్లడించినట్టు తెలిసింది. దీంతో రాష్ట్ర సాగునీటి పారుదల శాఖ ఉన్నతాధికారులు అందరూ మంగళవారం మధ్యాహ్నం కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు తరలివెళ్లారు. అయితే సాయంత్రం నాలుగు గంటల వరకు ఇరిగేషన్ శాఖ అధికారుల కు ముఖ్యమంత్రి సమయమివ్వలేదు. ముఖ్యమంత్రి ఈరోజు సమీక్ష నిర్వహించడం లేదని, బుధవారం జలసౌధలోనే ప్ర త్యేక సమీక్ష నిర్వహిస్తారని చెప్పి సీఎంవో అధికారులు ఇరిగేష న్ శాఖ అధికారులను తిప్పిపంపినట్టు విశ్వసనీయ సమాచారం. అక్కడి వ ర కు బాగానే ఉన్నా, ఇరిగేష న్ శాఖ ఉన్నతాధికారులను కలువని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాత్రం ఏ హోదాలో లేని కేంద్ర జ ల్‌శక్తి శాఖ మాజీ సలహాదారు వెదిరె శ్రీ రాంతో భేటీ కావడం చర్చ నీయాంశంగా మారింది. దాదాపు గంటకుపై రహస్య మంతనాలు సాగించారని విశ్వసనీయంగా తెలిసింది. ఎన్‌డీఎస్ఏ నివేదిక పై చర్చించినట్టు తెలుస్తున్నది. ఇప్పటికే అది ఎన్‌డీఎస్ఏ నివేదిక కాదని, ఎన్డీయే నివేదిక అని బీఆర్ఎస్ విమర్శిస్తున్నది. అదే స మ యంలో బీజేపీ సర్కారులో కీల కంగా పనిచేసిన వెదిరె, అదే కాళేశ్వరం ప్రాజెక్టుపై పదేపదే ఆరోపణలు చేస్తున్న ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి భేటీ కావడం ప్రాధాన్యం సంత రించుకున్నది. అందులోనూ ఇరిగేషన్ శాఖకు చెందిన అధికారులు ఎవరూ లేకుండా వారు మంతనాలు సాగించడం తీవ్ర చ ర్చనీయాంశంగా మారింది.

కాళేశ్వరంపై వెదిరె ఆరోపణలు

కాళేశ్వరం ప్రాజెక్టుపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తరహాలోనే వెదిరె శ్రీరాం సైతం ఆది నుంచీ అనేక ఆరోపణలు చేస్తున్నారు. నిరర్థక ప్రాజెక్టు అంటూ నిరాధార ఆరోప ణ లు చేస్తున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణకు ఏర్పాటుచేసిన జస్టిస్ ఘోష్ కమిషన్ ఎదుట కూడా ప్ర త్యేకంగా హాజరై పలు రిపోర్టులను వ్య క్తిగతంగా సమర్పించారు. అయితే ఆ సమయంలో అవ న్నీ నిరాధారమంటూ కమిషన్ కూడా తప్పుబట్టింది. అదే వేరే విష యం. తదుపరి విచారణకు కమిషన్ ఆయనను కనీసం పిలువనూ లేదు. ఇదిలాఉంటే ఇచ్చంపల్లి తన డ్రీమ్ ప్రాజెక్టు అంటూ వెదిరె శ్రీరాం అనేక సందర్భాల్లో బాహాటంగానే వెల్లడించారు. అయితే కేసీఆర్ సర్కారు ఆ ప్రతిపాదనను పక్కనపెట్టి మేడగడ్డను నిర్మించింది. దానికి బ్రేకులు వేసింది. ఇక మేడిగడ్డ బరాజ్ ఘటన తరువాత వెదిరె మళ్లీ తన ప్రయత్నాలను ముమ్మరం చేసినట్టు గత కొంతకాలంగా ప్రచారం జ రుగుతున్నది. గోదావరి కావేరి లింక్ ప్రాజెక్టును అడ్డంపెట్టుకుని ఇచ్చంప ల్లిని తెరమీదకు కూడా తీసుకొచ్చారు. ఇచ్చంప ల్లి వ ద్ద ఎత్తు పెంచి డ్యామ్‌ను నిర్మిస్తే మేడిగడ్డ అవసర ఉండబోదని గత ఎన్‌డబ్ల్యూడీఏ సమావేశంలో ప్రతిపాదించారు కూడా. ఇప్పుడు కేంద్ర సర్కారులో కీలకపాత్ర పోషిస్తున్న వెదిరె శ్రీరాం ఇటు ఎన్‌డీఎస్ఏ నివేదిక రూపకల్పనలోనూ చ క్రం తిప్పినట్టు ఇరిగేషన్ శాఖలో జోరుగా ప్రచారం జరుగుతున్నది. తాజాగా నివేదిక సమర్పించిన అనంతరం ఇప్పుడు వారిరువురు భేటీకావడం రాజకీయ ప్రాధాన్యంను సంతరించుకున్నది.

సీఎం సమీక్ష వాయిదా!

ఇరిగేషన్ శాఖపై సీఎం రేవంత్‌రెడ్డి జలసౌధలో బుధవారం నిర్వహించాల్సిన ప్రత్యేక సమీక్ష సమావేశం కూడా వాయిదాపడినట్టు తెలుస్తున్నది. తొలుత నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం ఇటీవల రాత పరీక్ష ద్వారా ఎంపికైన 400 మంది ఏఈలు, జూనియర్ టెక్నికల్ ఆఫీసర్లకు అపాయింట్‌